# రేపు స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**కారేపల్లి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సంత ప్రాంగణంలో గల వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం రేపు అనగా సోమవారం ఘనంగా నిర్వహించబడని ఆలయ ఈవో కే. వేణుగోపాలచార్యులు, జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమ వారం పౌర్ణమి సందర్భంగా సంత వెంకటేశ్వర స్వామి కళ్యాణం కనుల పండగ నిర్వహించబడునని ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు సుప్రభాత సేవ, పంచామృతాలతో అభిషేకము, స్వామివారి అలంకరణ, స్వామి వారి సర్వదర్శనము, తీర్థ ప్రసా దాలు, అనంతరం తొమ్మిది గంటల 45 నిమిషాలకు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించబడును. ఈ కళ్యాణ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. సాయంత్రం నాలుగు గంటల నుంచి గ్రామంలోని పురవీధులలో స్వామివారి ఊరేగింపు నిర్వహించబడును. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు పేర్కొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

ఆదివారం | 1 | మార్చి | 2026 ◆ పేజీలు : 5




## కెపిఆర్ సైన్స్ ఫెయిర్ ఆదర్శనీయం... ఎమ్మెల్యే రాగమయి

- 850 ప్రాజెక్టులను అలరించిన చిన్నారులు
- ప్రాజెక్టు ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను పెంచుతాయి ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతి ):** జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా, పట్టణంలోని కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుక లను పాఠశాల కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ హాజరైనారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రదర్శన ప్రారం భించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను ఆమె పరిశీలించి, సుమారు 850 ప్రాజెక్టులను విద్యార్థులు ఏర్పాటు చేయగా

మిగతా 2 లో...



## వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి

# 15 కోట్లు తెచ్చా.. ఇంకా తెస్తా..

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్

- వార్డులన్నీటిని సమానంగా అభివృద్ధి చేస్తా..
- చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

**ఖమ్మం వైరా, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు తెచ్చానని,.ఇంకా తెస్తానని ఎమ్మెల్యే మాలోతు రామ దాస్ నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతి థిగా పాల్గొని మాట్లాడారు. ఎన్ని కల్లో ప్రజలకు చెప్పిన ప్రతి మాట నెరవేరుస్తానన్నారు. ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క సహకా రంతో వైరా నియోజకవర్గాన్ని, పురపాలకాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేయడమే తన ధ్యాయమ న్నారు. ప్రతి వార్డు నుండి ఎస్టిమే షన్ ప్రతిపాదనలు

మిగతా 2 లో...

# పిచ్చి కుక్క స్వైరవిహారం..!

- 8 మంది పై దాడి చేయటంతో తీవ్ర గాయాలు
- జనం పైకి దూసుకరావటంతో... భయంతో పరుగులు.
- వెంటబడి హతమార్చిన స్థానిక యువత. బాధితులను
- పరామర్శించిన డీపీవో, డీయంఅండొచ్చా.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి :** ఓ పిచ్చి కుక్క శనివారం సైర్వ విహారం చేసి...8 మందిని గాయపరి చింది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ముజ్జుగూడెం లో శనివారం పిచ్చి కుక్క సైర్వ విహారం చేయటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామంలో రహదారి

మిగతా 2 లో...

## ప్రజల దాహార్తి తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** ప్రజల దాహార్తి ని తీర్చేందుకు సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలం లోని అమ్మగూడెం పంచాయతీ లో మాజీ సర్పంచ్ పొట్ట రామారావు జ్ఞాపకార్థం రూ.5 లక్షలతో వెంకటేశ్వర గార్డెన్ ఎండీ పొట్ట చంద్రశేఖర్ తన అన్న పేరుతో సొంతంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడారు... ప్రజల దాహార్తి ని తీర్చేందుకు తమ కుటుంబం సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ద్వారా మంచినీటి ని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేణు. వార్డు సభ్యులు భవాని, కళ్యాణి, కె.వెంకటేశ్వర్లు. నరసయ్య, చంద్రశేఖర్," అడపాల రవీందర్. రామారావు. నాగేశ్వరరావు. కె.సత్యం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కెపిఆర్ సైన్స్ ఫెయిర్ ఆదర్శనీయం... ఎమ్మెల్యే రాగమయి



(మొదటి పేజీ తరువాయి...)

వాటిలో చిట్టి రోబో, చంద్రయన్, జెమిని ఏఐ, రక్త పరీక్ష, లివర్ లంగ్స్ పనితీరు బీపీ చెకింగ్, సోలార్ సిస్టం, జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, కార్బన్ శుద్దీకరణ, బిఎస్-4, శాటిలైట్ స్పేస్ స్టేషన్ నమూనా, రోవర్ నమూనా, పొల్యూషన్ కంట్రోల్, సేఫ్టీ మెథడ్స్, సౌర వ్యవస్థ వంటి బృహత్తర ప్రాజెక్టులను ఆమె పరిశీలించారు. ప్రతి ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించి తయారుచేసిన చిన్నారులను అభినందించి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ కాంతి పరిక్షేపనం పై పరిశోధన చేసి, 1930 సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న సందర్భంగా ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి ప్రాజెక్టులు చేయటం వలన వారిలో ఉన్న నైపుణ్యం తెలుసుకోవచ్చని, దీని ద్వారా తెలివితేటలు పెరుగుతాయని, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. ఎక్కడా లేనివిధంగా కెపిఆర్ పాఠశాలలో ఇన్ని ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం పట్ల పాఠశాల యజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థుల శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ, రాబోయే భవిష్యత్తులో సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్లే బాధ్యత వహించాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ వినూత్నంగా ఆలోచిస్తూ, మంచిగా చదువుకుంటూ, ఉజ్వల భవిష్యత్తుకు దారి చూపే విధంగా తమ ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల యజమాన్యం ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, 16 వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైరవిహారం..!



(మొదటి పేజీ తరువాయి...)

వెంట ఉన్న బీ.వెంకటేశ్వర్లు (65), అక్బర్ (16), బుర్రయ్య (65), ఆక్షయ కుమార్ (19), జాహిద్ (9), ఎస్.కె.రెహాన్(12), వీరయ్య (70) లపై దాడి చేసి విచక్షణారహితంగా 'గాయపరిచింది. రోడ్ల వెంట వెళ్లే వారి పై పిచ్చి కుక్క దాడి చేసేందుకు దూసుకొస్తుండటంతో ప్రజలు పరుగులు తీశారు. గ్రామస్తులు వెంటపడటంతో ఆచార్లగూడెం వైపు పరుగులు తీసింది. అదే సమయంలో ఆచార్లగూడెం కు చెందిన యాదయ్య (45) వాకింగ్ కు వస్తుండటంతో వెంటపడి తీవ్రంగా గాయపరిచింది. స్థానిక యువత పిచ్చి కుక్క వెంటపడి హతమార్చటంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బాధితులను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాగా వీరయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావటంతో ప్రథమ చికిత్స చేయించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీఫ్ దురిశెట్టి జిల్లా అధికారులను అప్రమతం చేశారు. వెంటనే జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి లు బాధితులను పరామర్శించారు. వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ఇంజక్షన్లు, మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం ముజ్జుగూడెం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కుక్కల నివారణ కు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధి కుక్కలను పట్టించి సుదూర ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్రమతంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్.మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, సర్పంచ్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, వైద్యాధికారి డాక్టర్. మంగళ, ఆయా పంచాయతీ సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, కొలికపొంగు ఉప్పలమ్మ, బొడ్డు వసంత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు తెచ్చా.. ఇంకా తెస్తా..





(మొదటి పేజీ తరువాయి...)

పంపాలని, వార్డు సభ్యులను కోరారు. అన్ని వార్డులకు పుష్కలంగా నిధులు ఇస్తానన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్న వైరా రింగ్ రోడ్డు సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్ ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అదేవిధంగా పల్లిపాడు దగ్గర కూడా సిగ్నల్ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ప్రభుత్వం నుండి నిధులు తేవడం తన వంతు, అభివృద్ధి చేయటం చైర్పర్సన్ వంతన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని వార్డులన్నిటిని పార్టీలకతీతంగా, సమపాళ్లల్లో అభివృద్ధి చేస్తానని, చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళికృష్ణ అన్నారు. పాలకవర్గం ఏర్పడ్డాక మొదటి కౌన్సిల్ సమావేశం కాపా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ గురులింగం13 అత్యవసర పనులను ఎజెండాలో పొందుపరిచి, ఖర్చుల వివరాలను సభలో వినిపించారు .సభ్యులు ప్రతి అంశాన్ని పరిశీలించి ఆయా పనులకు ఎందుకు అంత ఖర్చవుతుందో చెప్పాలని అడిగారు. ముఖ్యం గా ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ 5వ వార్డు కౌన్సిలర్ కట్ట స్వరూప రాణి, పదే పదే ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ 3వ వార్డు కౌన్సిలర్ బొర్ర ఉమాదేవి మున్సిపల్ శివారు ప్రాంతమైన పల్లిపాడుకు చెత్త బండ్లు వారం రోజులైనా రావడంలేదని, ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ప్రజా సమస్యలను లేవనెత్తారు. అన్ని వార్డుల సభ్యులు తమ తమ వార్డులలో ఉన్న సమస్యలను సభకు తెలియజేస్తూ, పరిష్కరించాలని కోరారు .12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత సుదీర్ఘంగా ప్రజా సమస్యలను వివరిస్తూ, లోపాలను ఎత్తిచూపుతూ, జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ ముళ్లపాటి రాజ్యలక్ష్మి మాట్లా డుతూ తమ వార్డులో సమస్యలు లేవని, ఏమైనా సమస్యలు ఉంటే తన భర్త సీతారాములు చూసుకుంటారని చెప్పటం కొసమెరుపు. ఏడవ వార్డు కౌన్సిలర్ పనితి సైదులు మాట్లాడుతూ, తమ వార్డులో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. మెయిన్ రోడ్డులో ఉన్న శ్రీగంధం టవర్ దగ్గర నుండి 5 అడుగుల లోతులో డ్రైనేజీ తీయిస్తున్నారని, ఆ డ్రైనేజీని, బ్రాహ్మణపల్లి దిగువకు వచ్చే 3 అడుగుల డ్రైనేజీకి అనుసంధానం చేశారని, అలా చేయటం వల్ల భారీగా డ్రైనేజీ వరద బ్రాహ్మణపల్లి నివాస ఇళ్లల్లోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఆప్లానింగ్ మార్చి శ్రీగంధం టవర్ దగ్గర నుంచి తల్లాడ రోడ్డు వైపు డ్రైన్ తీసి సాయిబాబా టెంపుల్ దగ్గర ఉన్న కుడికాలువ మీదుగా కాంక్రీట్ డ్రాయిన్ నిర్మించి పినపాక ఏటిలోకి మురుగునీరు ప్రవాహాన్నిపంపించాలని సూచించారు. సైదులు చెప్పిన సమస్యను కమిషనర్ నోట్ చేసుకున్నారు. 15, 16, 17, 18, 19 వార్డుల సభ్యులు తమ వార్డులు మున్సిపల్ శివారు ప్రాంతాల్లో ఉన్నందున ఇప్పటికీ గ్రామీణ పల్లెలుగానే ఉన్నాయని తమ వార్డులను పట్టణ వాతావరణానికి తీసుకురావాలని అన్నారు. డ్రైన్లు సిసి రోడ్లు స్ట్రీట్ లైట్లు, ఎల్ఈడీ లైట్లు నిర్మించి పట్టణ వాతావరణం కల్పించాలని సూచించారు. 4వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మ తోట శ్రావణి తన వార్డులో ఉన్న సమస్యలను వివరించారు. పట్టణంలో చికెన్ దుకాణాల్లో ఉన్న డస్ట్ ని వైరా కుడికాలువ ప్రాజెక్టు వద్ద డంపింగ్ చేస్తున్నారని దుర్వాసనతో పరిసర ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, మంచినీటి సౌకర్యం పూర్తిస్థాయిలో జరగటానికి కొత్త పైపులైను అవసరం ఉందన్నారు. 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు రాజ్యలక్ష్మి తమ వార్డులో ఉన్న సమస్యలను వివరిస్తూ, ఇప్పటికే పాడైపోయిన బోర్లను బాగు చేయించినట్టుగా చెప్పారు. రెండు చోట్ల పైప్లైన్ మరమ్మత్తులు చేయించామని అన్నారు. కరెంటు సమస్య డ్రైనేజీ సమస్య ఉందని సభకు తెలియజేశారు. రెండో వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి తమ వార్డు సమస్యలను సభకు తెలియజేశారు రోడ్లు డ్రైనేజీ సమస్య, ముఖ్యంగా స్మశాన వాటిక అవశ్యకత గురించి పదేపదే సభకు గుర్తు చేశారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేసినట్టుగా ఎమ్మెల్యే వివరించారు. 2వ వార్డుకు అధిక నిధులు వెచ్చించటం గమనహారం. మొదటి సమావేశం సమస్యల పరిష్కారం, అభివృద్ధి అంశం పైనే జరగటం మంచి పరిణామమని చంద్రకళ అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సభ్యులకు హామీ ఇచ్చారు. సుమారు 2 గంటల పాటు సాగిన మొదటి సాధారణ సమావేశంలో అనేక అభివృద్ధి అంశాలు చర్చకి వచ్చాయి. విద్యుత్ శాఖ డీఈ రమేష్, సానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరన్న, యు డి సి, ఇన్చార్జి మేనేజర్ సుధీర్, మున్సిపల్ ఏఈ యాకూబ్ నాయక్, వార్డ్ ఆఫీసర్ లాల్మియా, నారాయణ, వెంకటకృష్ణ, కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు లో ఘనంగా టైలర్స్ డే



**కల్లూరు, ఫిబ్రవరి 28, ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో శనివారం టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. దర్జీ గా జీవితాన్ని ప్రారంభించి స్వశక్తి వీతో చైర్మన్గా ఎదిగిన మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ను కల్లూరు టైలర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. టైలర్స్ డే వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ టైలర్ల శ్రమకు గౌరవంగా తెలిపే ప్రత్యేక దినోత్సవం టైలర్స్ డే అన్నారు. టైలర్స్ మన అభిరుచిని అర్థం చేసుకొని మన శరీరాకృతిని సరిపోయే విధంగా డిజైన్ చేస్తారు. వారు ఫ్యాషన్ డిజైనర్లు, బుటిక్ యజమానులు, కాస్ట్యూమ్ డిజైనర్లు గా పని చేస్తారు, ఈ కార్యక్రమంలో యాస మాధవరావు, బైర్ల కాంతారావు, నారుమళ్ళ రాంబాబు, కోపేల సురేష్, మదీనా టైలర్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి వర్యులుమల్లు విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటాపురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని వెంకటాపురం సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శనివారం ప్రగతి భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి వచ్చేనెల ఎనిమిదో తారీకు వెంకటాపురంలో జరిగే తన మనవడు క్రిషివ్ రామ్ రెడ్డి అన్నప్రశ్న కార్యక్రమానికి హాజరై తన మనవడిని ఆశీర్వదించగలరని కోరినారు వారి వెంట వారి కుటుంబ సభ్యుల ఉన్నారు

# తన్నీరు సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం

- ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర రావు, పిట్ సెక్రటరీ రామారావు



**సత్తుపల్లి ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** జేవిఆర్ ఓసి లో గత40సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసుకొని శనివారం పదవి విరమణ పొందుతున్న తన్నీరు సత్యనారాయణ ఇ.పి ఫిట్టర్ సేవలు ఆదర్శనీయమని,ఐఎన్ టి యుసి ఫిట్ సెక్రెటరీ రామారావు అన్నారు. ఐ.ఎన్.టి.యూ.సీ నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటేశ్వరరావు వారి యొక్క బృందం తన్నీరు సత్యనారాయణ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ 40 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు మంచిగా నిర్వహించారని, పలువురికి ఆదర్శప్రాయాలుగా ఉన్నారని, వారి మంచితనం ఎదుటివారికి నిదర్శనంగా, వివాదరహితంగా ఉన్నదని, పదవీ విరమణ అనంతరం కుటుంబం సభ్యులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడు మంచి జీవితాన్ని ఇవ్వాలని కోరారు. వారు సింగరేణిలో ఒక నిబత్తత కలిగి మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. పని విషయంలో కానీ, తన వ్యక్తిగత విషయంలో గాని ఎటువంటి రీమార్క్ లేకుండా చాలా సంతోషంగా పదవి విరమణ చేస్తున్నారన్నారు .ఈ కార్యక్రమం లో డి.ఎల్.ఆర్ ఇంచార్జి మురళి కృష్ణ, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సురేష్, శ్రీధర్,రత్నాకర్,పొట్టి కిరణ్, రమేష్, బాలకృష్ణ,షరీఫ్, ఖాజా,చంద్రశేఖర్, చంద్ర మౌళి సంతోష్,గాలి వెంకటేష్, జనగాం శ్రీనివాస్,రవిశంకర్, రాము, లింగ మూర్తి, మోహ న రావు, రాజేందర్,చంద్,శ్రీకాంత్,నాయకులు కార్యకర్తలు, డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు ఉన్నారు.

## మూగ జీవుల సేవే - పరమాత్ముడి సేవ

- మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత



**మధిర ప్రజా జ్యోతి** మధిర పట్టణంలో 4వ వార్డ్ ఇల్లందు పాడు గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ – గోపాల మిత్ర వారి ఆధ్వర్యంలో శనివారం పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినారు ఈ సందర్భంగా స్థానిక నూతన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మండల పశుసంవర్ధక శాఖ అభినందనలు తెలియజేస్తూ శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం ప్రారంభించారు ఈ శిబిరాన్ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఉమా కుమారి పశువైద్య పరీక్షలు చేసినారు ఈ శిబిరంలో ఎదకురాని, తిరిగి పోర్లే, పశువులు ఎదలో ఉన్న పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి ఎద ఇంజక్షన్ చేసినారు దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించినారు ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని ఉద్దేశించి చైర్మన్ గారు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పశు వైద్య శిబిరాలను పాడిపోషకులు సద్వినియోగం చేసుకోవాలని నోరులేని జీవుల పట్ల సేవాభావం పెంపొందించుకొని పశుగణాభివృద్ధికి తోడ్పడాలని ఇదే పరమాత్ముడి సేవని తెలిపారు ఈ శిబిరంలో సూపర్వైజర్ జావీద్, మండల పశువైద్య సహాయ అధికారులు లక్ష్మణరావు, కిరణ్, కొండలరావు, గోపాల మిత్రులు సురేష్, వలరాజు, బోసు, మురళి, వెంకటకృష్ణ, మరియు గ్రామ పెద్దలు సూర్యదేవర శ్రీనివాసరావు గారు వంకాయలపాటి బోసు, బోడేపుడి గోపి, తదితరు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసినారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో శనివారం టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. నవభారత్ టైలరింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు వెగ్గళం విశ్వానాథం మాట్లాడారు...రెడ్మేడ్ రంగం తో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న టైలర్స్ వృత్తి పూర్తిగా దెబ్బతిందని పేర్కొన్నారు. టైలర్స్ కు ప్రత్యేక రాయితీలు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహేశ్వర అప్పారావు. తుమ్మా వెంకట్రావ్, యాకోబ్, వాసు. హరి, విశ్వేషరరావు. సుబ్బారావు, సత్యానారాయణ, ఎల్లేష్, గౌస్, శ్రీను, తేజావత్తు వాసు రమేష్, భాసిం, రఫీ, జనార్ధన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించాలి

- ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఎర్రుపాలెం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మా ఎర్రుపాలెం సర్పంచ్ నంద్రు అశ్విని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారు నిర్వహించిన ప్రయోగాల గురించి చర్చించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, వారి ఆలోచనా శక్తి మరియు వినూత్న భావాలపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"విజ్ఞానం మన దైనందిన జీవితంలో ఒక భాగం. సమాజానికి మరియు దేశానికి ఉపయోగపడే కొత్త ప్రాజెక్టులను రూపొందించే ఆలోచనా విధానం ప్రతి ఒక్కరిలో ఉండటం చాలా ముఖ్యమైనది. ప్రతి విద్యార్థి వినూత్నంగా ఆలోచించడం తన బాధ్యతగా భావించాలి. సృజనాత్మక ఆలోచనలు కలిగిన ప్రతి విద్యార్థికి మేము ఎల్లప్పుడూ సహాయక హస్తం అందిస్తాము.ఆమె ప్రేరణాత్మక సందేశం విద్యార్థులకు ఉత్సాహాన్ని నింపి, మరింత పరిశోధనాత్మకంగా ఆలోచిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సందర్భంగా కోరారు.

## బ్రిలియంట్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ డే



**కారేపల్లి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల బ్రిలియంట్ స్కూల్ లో శనివారం జాతీయ సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సివి రామన్ ఆవిష్కరణ అయిన రామన్ ఎఫెక్ట్ గుర్తుగా జాతీయ సైన్స్ డే జరుపుకుంటారు.ఈ సందర్భంగా పాఠశాలలో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులతో పాల్గొన్నారు. ముఖ్యంగా అగ్నిపర్వత విస్ఫోటనం మోడల్, వర్షపు నీటి సంరక్షణ, సోలార్ ఎనర్జీ వినియోగం, మాగ్నెటిజం, వాయు కాలుష్యం నివారణ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ, "సైన్స్ మన దైనందిన జీవితంలో ఒక భాగం, విద్యార్థులు ప్రశ్నించడం, పరిశోధించడం, ఆలోచించడం నేర్చుకోవాలి" అని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, మౌనిక, ముంతాజ్, ఉమా రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**మధిర ప్రజా జ్యోతి:** భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన భారత భౌతిక రసాయన శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ (సర్ సివి రామన్) భౌతిక శాస్త్రంలో కాంతి మీద అనేక పరిశోధన లు చేసి రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టినందున 1930 ఫిబ్రవరి 28 తేదీన ప్రఖ్యాత నోబెల్ బహుమతి పొందిన సందర్భంగా భారత దేశ వ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి నందు సైన్స్ దినోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు మాట్లాడుతూ సివి రామన్ గారు గొప్ప శాస్త్రవేత్త అని ఆయన పరిశోధనల వలన భారతదేశం గర్వించదగ్గ స్థాయిలో అభివృద్ధి చెందింది అని పేర్కొన్నారు అనంతరం విద్యార్థులకు సైన్సు లో క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి మొదటి ద్వితీయ బహుమతుల సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అభినందించినారు ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి ఉపాధ్యాయులు బుసా కోటేశ్వరరావు జ్ఞానేశ్వర్ చారి సీనియర్ సైన్సు ఉపాధ్యాయులు కంచిపోగు ఆదాం పైడిపల్లి కిషోర్ సంధ్యారాణి జ్యోతిర్మయి రామచంద్ర రావు, తదితరులు విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఎస్ వి అకాడమీ నందు ఘనంగా సైన్స్ దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఎస్ వి అకాడమీ పాఠశాలలో మూడో తరగతి నుండి పదవ తరగతి వరకు శనివారం సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ ప్రయోగాలను ప్రదర్శించి సందర్శికులకు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ప్రయోగాల గురించి వివరించారు ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ మిరియాల శ్యాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రోత్సహిస్తూ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ పాలక మండలి సమావేశం



**కారేపల్లి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ పాలక మండలి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశం సర్పంచ్ పూసం ఎల్లయ్య అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామములోని పలు సమస్యలపై తీర్మానాలు, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ, గతంలో చేసిన పనులకు చెల్లించవలసిన బకాయిల గురించి చర్చించి పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ అధ్వర్యంలో చనిపోయిన కుటుంబానికి సహాయం



**వేంసూరు ఫిబ్రవరి28 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో భరణిపాడు గ్రామంలో ఇటీవల చనిపోయిన గుళ్ళపుటి ముసలమ్మ కుటుంబానికి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యర్యంలో రెండు రైస్ బ్యాగ్ ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ముందుకు కొనసాగుతున్నారు యువత గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబనికి చేయూతగా ఫ్రెండ్స్ యూత్ పనిచేస్తుందని చెప్పారు.

## చిన్న వయసులో వచ్చిన పదవికి వన్నె తేవాలి - విశ్రాంతి ఉద్యోగులు



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి** చిన్న వయసులో కట్ల సంతోష్ కి వచ్చిన పదవికి వన్నె తేవాలని వైరా విశ్రాంతి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఇటీవల వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు నుండి భారీ మెజార్టీతో గెలుపొంది, మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన కట్ల సంతోషిని శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం వైరా మండల యూనిట్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయంలో సంతోష్ కి దీవెనలతో పాటు, శాలువా కప్పి సన్మానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత పదవులకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం వైరా మండల అధ్యక్షులు చల్లా కృష్ణారావు, పైడిపల్లి సత్యనారాయణ, సూరి సారు, సామినేని వెంకటేశ్వర రావు, వజినేపల్లి పిచ్చయ్య, ఎస్.కె వలిజాన్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు గ్రామం లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పర్యటన



**వేంసూర్ ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** కందుకూరు గ్రామం లో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నూతన చైర్మన్ శ్రీ బండి వెంకటకృష్ణ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొని నూతన చైర్మన్ కు మరియు కమిటీ కీ శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు అనంతరం కందుకూరు గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి మరియు జక్కంపూడి రంగా,సీతా మరియు తుంగ శ్రీను, సుజాత ఇందిరమ్మ ఇల్లుల గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు రాగమయి దయానంద్ బురుగు రాజా, మౌనిక గారి కుమారుడు అన్నప్రాసన వేడుక కార్యక్రమం లో పాల్గొని బాబును ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి,కందుకూరు కాంగ్రెస్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి , కొప్పుల వెంకటేశ్వర రెడ్డి, బాపిరెడ్డి, బూరుగు రవి, కందుకూరు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, ఇందిరమ్మ కమిటీ,ప్రజలు పాల్గొన్నారు

# యేసు బోధనలు సమాజంలో శాంతిని నెలకొల్పుతాయి

- బిషప్ సగిలి ప్రకాష్
- రెండవ రోజు కరుణగిరిలో ప్రత్యేక ప్రార్థనలు
- కొనసాగుతున్న కరుణ గిరి పుణ్యక్షేత్ర మహోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** శనివారం ప్రత్యేక వాక్య బోధనలు దేవుని ధ్యాన అంశము, దేవుని మహాశక్తి ఎంత గొప్పదో తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ జీవితములో ఉన్న బాధల నుండి విముక్తి కలుగుటకు తప్పక ప్రార్థన చేయాలని , బాధలనుండి విముక్తి పొందుటకు అలసి సొలసి ఉన్న సమస్త జనులారా నా యొద్దకు రండి మీకు విశ్రాంతి ఇచ్చెదను అనే వాక్యము గురించి, పక్షులను జంతువులను పోషించిన దేవుడు జనులను పోషిస్తాడు అని ప్రఖ్యాత బైబిలు వాక్య బోధకులు డివైన్ మెర్సి బృందం ఫాదర్ జై సన్ బోధించినారు.సాయంత్రము కరుణగిరి దేవాలయం చుట్టూ మేరీ మాత స్వరూప ప్రదక్షిణ ప్రత్యేక బలి పూజలు సమర్పించిన రెవరెండ్ ఫాదర్ వికార్ జనరల్ తప్పేట శౌరి ,వాక్య పరిచర్య చేసిన ఫాదర్ జై సన్.కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలు కొనసాగుతూ ఉన్నాయని ఖమ్మం కతోలిక పీఠ అధిపతి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియపరిచి నారు .యాత్ర ఉత్సవాలు కొనసాగుతున్నాయని ప్రఖ్యాత వాక్య బోధకులు డివైన్ మెర్సి మంగళగిరి బృందం వారు అత్యంత విలువైన సువార్త బోధనలు తెలియ పరుస్తున్నారని,సమాజంలో శాంతి ఉండాలి అంటే ఏసు క్రీస్తు బోధనాలు చాలా అవసరం అని తెలియపరిచినారు.ఈనాటి కార్యక్రమం లో ప్రత్యేక బలి పూజ మేరీ మాత స్వరూప ఊరేగింపు ,సాంస్కృతిక కార్యక్రమాలు నడిచినాయని తెలియపరిచినారు.అనంతరం క్రైస్తవ గీతాల బృంద నృత్య పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందరు చేసినారు. ఈ కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జోర్నసు,అసిస్టెంట్ ఫాదర్ అంతోని, ఫాదర్ కొమ్ము అంతోని, ఫాదర్ యాంజిలో, ఫాదర్ ఎలియాస్,ఫాదర్ జయరాజు, లు పాల్గొన్నారు.సాంస్కృతిక పోటీల జడ్జిలుగా రెవరెండ్ ఫాదర్ దామల సురేష్ బ్లైండ్ స్కూల్ సిస్టర్ ,సెమినేరి బ్రదర్ పాల్గొన్నారు సాంస్కృతిక విభాగ కన్వీనర్ రెవరెండ్ ఫాదర్ పాల్ రా జ్ ,సహాయకులుగా ఎం .ప్రసాద్ ,ఎం బాబురావు ,కే .ప్రసాద్ కరుణగిరి పుణ్యక్షేత్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.శనివారం సాయంత్రం పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ వారి ఆధ్వర్యంలో బుర్రకథ ప్రదర్శించబడినది

## మానవతా దృక్పథాన్ని చాటిన ఏ ఐ సి సి

- సేవకుని కష్టము సంక్షేమమే లక్ష్యం తోడుగా ఏ ఐ సి సి
- మండల అధ్యక్షుడికి 10 వేలు ఆర్థిక సహాయం



**కల్లూరు ఫిబ్రవరి 28 ప్రజా జ్యోతి** అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) సేవకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్ తెలిపారు. సేవా దృక్పథంతో పనిచేస్తున్న ఏఐసిసి ఆపదలో ఉన్న సేవకులను ఆదుకోవడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన ఖమ్మంపాటి రవి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆరోగ్యం మెరుగుపడడం తో డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఏఐసిసి నాయకులు పరిచారకుల స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం కలగాలని దేవుని ప్రార్థించారు. ఖమ్మంపాటి రవి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సేవకులకు తోడ్పాటు అందించడం బాధ్యతగా భావిస్తున్నామని నిర్మల్ కుమార్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ సూచనల మేరకు ఆపదలో ఉన్న సేవకునికి అండగా ఏఐసిసి ఉందని పేర్కొన్నారు. సేవకుల ఐక్యతతో ఏఐసీసీ బలపరిచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పి.డి. దాసు, కల్లూరు మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, ఖమ్మంపాటి జయరాజు, ఇర్మియ తదితర సేవకులు పాల్గొన్నారు.

## చైర్మన్ ను సన్మానించిన టీ ఎస్ యు టి ఎఫ్ నాయకులు



**కల్లూరు ఫిబ్రవరి 28: ప్రజాజ్యోతి** కల్లూరు మున్సిపల్ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ని టి ఎస్ యు టి ఎఫ్ మండల కమిటీ అభినందిస్తూ సన్మానం కార్యక్రమం జరిగింది. కల్లూరు మున్సిపాలిటీ కేంద్ర పరిధిలో పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పాఠశాలల అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని చైర్మన్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.విజయ్ కుమార్, మండల అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జి. సుధీర్, మండల ఉపాధ్యక్షులు జి. సుజాత, మహిళా ఉపాధ్యాయులు వి. నాగమణి, సి హెచ్ సరస్వతి, ఎం. జ్యోతి, ఎం. కళ్యాణి, జి. తిరుపతమ్మ, కే. నవ్య కమిటీ సభ్యులు బి. రాంబాబు, బి. లక్ష్మణ్, ఏ. రాజుగారు, సీనియర్ కార్యకర్తలు చావా నవీన్, టి. రాంబాబు, జి. వెంకయ్య, వై. అప్పారావు, ఏ. చక్రవర్తి, పి. శ్రీనివాస్ రెడ్డి, కే. రాధాకృష్ణ, బి. శ్రీను, వై. నాగరాజు, ఎస్ అప్పారావు, ఎస్. ఆంజనేయులు పాల్గొన్నారు.

## నల్లమోతు శైలజాను సన్మానించిన ఎమ్మెల్యే రామదాస్ నాయక్



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిదిలోని 15వ వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజాను, శనివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శాలువా కప్పి సన్మానించారు. ఆమె ఖమ్మంలో ఉన్న ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని ఆయన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆప్యాయంగా ఆహ్వానించి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ మాట్లాడుతూ, శివారు గ్రామమైన తమ వార్డుని ప్రత్యేక అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వాలని, ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రబాబు, వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, దిద్దుపూడి పార్టీ కార్యదర్శి మాచర్ల నాగభూషణం, కౌన్సిలర్ భర్త నల్లమోతు సురేష్, చెరుకుపల్లి రాము తదితరులు ఉన్నారు

# ముమ్మరంగా సామాజిక, ఆర్థిక సర్వే

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఇప్పటివరకు సర్వేలో ఖమ్మం జిల్లాకు చెందిన వారు 522, ఇతర జిల్లాలకు చెందినవారు 107, ఇతర రాష్ట్రాలకు చెందినవారు
- అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- సంబంధించిన వ్యక్తులు సర్వేకు సహకరించాలి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్లలో ఫిబ్రవరి 24న భూదాన్ భూములలో చేపట్టిన ఆక్రమణల తొలగింపు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయిన వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే ముమ్మరంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 21 మంది తహశీల్దార్లకు సంబంధిత వ్యక్తుల సామాజిక, ఆర్థిక సర్వే చేపట్టి,యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేయగా, ఇప్పటి వరకు ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన 182 మంది, ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాల కు చెందిన 340 మంది ఉన్నారని, అలాగే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు చెందినవారు 107 మంది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియ కొన సాగుతుంద ని, యుద్ధ ప్రాతిప దికన పూర్తికి చర్యలు చేపట్టినట్లు, పూర్తి అయిన తర్వాత అర్హులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నివాస స్థల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు చర్యలు చేపడతామన్నారు.సర్వే కు సంబంధించిన వ్యక్తులు, వారి వారి గ్రామాల్లో అందుబాటులో ఉండి, సామా జిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల ఎంబెడెడ్ ఏ.ఐ వర్క్ షాప్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సాఫ్ట్ వేర్ రంగం కేవలం ప్రోగ్రామింగ్ కి మాత్రమే పరిమితం కాదని, హార్డ్ వేర్ రంగం లో సైతం తన స్థానాన్ని సుస్థిర పరుచుకుంది యస్.బీ.ఐ.టీ కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.శనివారం కళాశాల ఆవరణలో ఐదు రోజుల ఎంబెడెడ్ ఏ.ఐ వర్క్ షాప్ ముగింపు వేడుకలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఎంబెడెడ్ సీ ద్వారా ఇప్పటికే ఎలక్ట్రికల్, ఎలెక్ట్రానిక్స్ రంగంలో సాఫ్ట్ వేర్ ప్రోగ్రామింగ్ వాడుకలో ఉన్నప్పటికీ, కొత్తగా మైక్రో కంట్రోలర్స్ లో కృత్రిమ మేధ ను అనుసంధానించడం ద్వారా నూతన అధ్యయనానికి నాంది పలికిందని తెలిపారు. ముగింపు వేడుకలకు కెర్నల్ మాస్టర్స్ ఫౌండర్ డైరెక్టర్ బి.కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు.తమ కళాశాలలోని ఈ. సీ.ఈ మరియు ఈ.ఈ.ఈ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ చిప్స్ లో ప్రోగ్రామింగ్ పై అవగాహన కల్పించగలిగామని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా జి.ధాత్రి తెలిపారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్,ఐ.ఓ.టీ, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, సెమీ కండక్టర్ రంగాలలో హార్డ్ వేర్ తో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఎలా వినియోగంలో ఉందో ప్రాక్టికల్ గా వివరించగలిగామని తెలిపారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ మనిషి దైనందిన వ్యవహారాలను సులభతరం చేయగా, హార్డ్ వేర్ కు జోడించడంతో జీవన శైలి సులభతరం అయిందని కళాశాల వైస్ చైర్మన్ కె.శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు.ముఖ్య అతిథి కిషోర్ కుమార్ మాట్లాడుతూ కేవలం రవాణా రంగం లో నే కాక వైద్య రంగంలో కూడా రోబోటిక్ సర్జరీ లో సైతం ఎంబెడెడ్ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో ఉందని తెలిపారు. సూక్ష్మమైన చిప్ నుండి అంతరిక్ష పరిశోధనల వరకు ఈ టెక్నాలజీ ఉ ప యోగ ప డుతుంద ని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం సాఫ్ట్ వేర్ వైపే కాక, వివిధ టెక్నాలజీ లను మిళితం చేసే ఆలోచన చేయాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతి రంగంలో కృత్రిమ మేధ తప్పనిసరి అయిందని గుర్తు చేస్తూ,విద్యార్థులు అటు హార్డ్ వేర్ వైపు, ఇటు సాఫ్ట్ వేర్ వైపు రెండు రంగాలలో ఉద్యోగాలకు సిద్ధంగా ఉండగలరని అభిప్రాయపడ్డారు .సెమీ కండక్టర్, మైక్రో కంట్రోలర్స్ లలో మెషిన్ లెర్నింగ్ మోడల్స్ ను అనుసంధానించడమే ఎంబెడెడ్ ఏ.ఐ అని నిర్వచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డి.నాగరాజు,ఈ.సి.ఈ. విభాగపు అధిపతి డా కె. అమిత్ బింధాజ్, ఈ.ఈ.ఈ. విభాగపు అధిపతి డా టి. చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

- కేవలం రూ..151 రూపాయలతో భక్తుల చెంతకు తలంబ్రాలు



**సత్తుపల్లి ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి)** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం రూ.. 151 రూపాయలతో అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ తెలిపారు. శనివారం వారి కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్ను ఆవిష్కరించిన,అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం,టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా డబ్ల్యూ.డబ్ల్యూ. డబ్ల్యు. టిజిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్.జిఓవి.ఇన్ బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 & 7981790551, అశ్వరావుపేట 7337072844, విఎం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఏడీసీలు ఇజ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, వి బి ఓ ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా పాల్గొన్నారు.

# కేజీబీవీ లో ఘనంగా సైన్స్ డే.

- ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య.



**కారేపల్లి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల కేజీబీ పాఠశాల నందు శనివారం జాతీయ సైన్సు దినోత్సవంను పాఠశాల స్పెషల్ అధికారి ఝాన్సీ సౌజన్య, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సైన్సు దినోత్సవం ను పురస్కరించుకొని విద్యార్థులు వివిధ సాంకేతిక ప్రయోగాలతో పాటు చంద్రియాన్-3, వాతావరణ కాలుష్యం, నీటి శుభ్రత , అడవి ప్రఖ్యాత, మనం తీసుకునే ఆహార నియమ నిబంధనలు వివిధ కార్యక్రమాలపై విద్యార్థులు ప్రయోగాత్మకంగా ప్రయోగాలు చేసి చూపించారు.అదేవిధంగా సైన్సు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, మూఢనమ్మకాలను పారద్రోటుటకు సంబంధించిన డ్రామాలు ప్రదర్శించడం, సైన్సు పారుమాలను తెలియజేసే పాటలు, నృత్యాలు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య విద్యార్థులును-అభినందిస్తూ , సైన్సు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది, కృషి, పట్టుదల ఉంటే విద్యార్థులు సైంటిస్టులు కాగలరని, అబ్దుల్ కలాం వంటి ప్రముక వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు రధిరోహించాలని విద్యార్థులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.కవిత, విజయ, మమత, స్వాతి, అన్నపూర్ణ, షాహిని, విజయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

- మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులను ఇవ్వాల్సిందే
- వీధి కుక్కల పట్ల తగిన చర్యలు తీసుకోవాలి.
- జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు.



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:** పారిశుద్ధ్యం పట్ల అధికారులు అప్రమతంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శనివారం పంచాయతీ కార్యదర్శులతో జూమ్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులలో మాజీ సర్పంచ్లు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను నిబంధనల మేరకు ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు! వ్యక్తిగత. ఇతరత్రా 'కారణాలతో బిల్లులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ల శిక్షణ తరగతులలో వాటికి సంబంధించిన వివరాలను తెలియజేశామని అన్నారు. నిబంధనల మేరకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఆయా ఎంపీడీవో లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. వీధి కుక్కల పట్ల కార్యదర్శులు అప్రమతంగా ఉండాలన్నారు. వారంలో జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలను పట్టించి సూదూర ప్రాంతాల లో వదిలేయాలని సూచించారు. తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా యాక్షన్ ప్లాన్ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి, నేలకొండపల్లి ఎంపీడీఓ. యం.యర్రయ్య లు ఉన్నారు.